పర్యావరణ హిత బట్ట బ్యాగులను ప్రోత్సహించాలి : కలెక్టర్

రైతు బజార్ నందు క్లాత్ బ్యాగుల వెండింగ్ యంత్రాన్ని (ఎనీటైంబ్యాగ్)ని ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణహిత బట్టతో తయారుచేసిన చేతి సంచులు వాడకాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక తిరుపతి రైతు బజార్ నందు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్లాత్ బ్యాగుల వెండింగ్ యంత్రాన్ని (ఎనీ టైం బ్యాగ్) ని కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ నరేంద్రబాబు తో కలిసి ప్రారంభించారు. రైతు బజార్లో కూరగాయల నిత్యావసర సరుకులు కొనుగోలుకు వచ్చే ప్రజలు ప్లాస్టిక్ కవర్లు బ్యాగులు వాడకుండా బట్ట బ్యాగులను వాడేలా, 20 రూపాయల విలువ చేసే బట్ట సంచిని అతి తక్కువ ధరలో కేవలం 10 రూపాయలకే వెండింగ్ యంత్రం ద్వారా కాలుష్య నియంత్రణ మండలి వారు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ దిశగా పర్యావరణహిత బ్యాగులను అందుబాటులోకి తెచ్చారు అని ఇది మంచి శుభ పరిణామం అని అన్నారు. ఈ యంత్రంలో పది రూపాయల నోటు కానీ, రెండు ఐదు రూపాయల నాణేలు వేయడం ద్వారా బట్ట బ్యాగుల వెండింగ్ యంత్రం ద్వారా బట్ట బ్యాగులను పొందవచ్చు అని తెలిపారు. తొందరలోనే క్యూ ఆర్ కోడ్ ద్వారా కూడా డిజిటల్ పేమెంట్ చేసి కూడా ఈ బ్యాగులను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ మదన్ మోహన్ మార్కెటింగ్ సహాయ సంచాలకులు సురేంద్ర బాబు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి అక్తర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టండి

- కమిషనర్ శ్రీమతి హరిత

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ పారిశుద్ధ్య అధికారులను ఆదేశించారు. విష్ణు నివాసం పక్కన గల రోడ్డులో మురుగునీరు వస్తుండడం చూసి పారిశుద్ధ్య సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విష్ణు నివాసం పక్కన ఉన్నటువంటి తోపుడు బండ్లు నిర్వహించే వారు, షాపుల వాళ్ళు కాలువల్లో చెత్త వేస్తున్నారని సిబ్బంది చెప్పడంతో, కమిషనర్ హరిత స్పందిస్తూ పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వారిని గుర్తించి జరిమానాలు విధించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి వార్డుల్లో సచివాలయ శానిటరీ సెక్రెటరీలు ప్రతిరోజూ వార్డుల్లో పర్యటించి డ్రైన్ శుభ్రంగా ఉండేలా చెత్త తీయించాలన్నారు. నిరంతరం శుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, తిరుపతి పుణ్యక్షేత్రాన్ని పరిశుభ్రత నగరంగా నిలిపేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది ఉన్నారు.

భూ హక్కు రీసర్వే వేగవంతం కొరకు ట్యాబులను పంపిణి

- కమిషనర్ హరిత

విశాలాంధ్ర - తిరుపతి : వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకము సమగ్ర రీ సర్వే వేగవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన మన తిరుపతిలోని 102 సచివాలయాలకు శ్యామ్ సంగ్ గ్యాలక్సి ట్యాబులను అందించడం జరిగిందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం ట్యాబులను పంపిణీ చేసిన అనంతరం కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఇప్పటికే డ్రోన్ సర్వే పూర్తి చేయడం జరిగిందని, తిరుపతి కార్పొరేషన్ పరిధి 27 స్క్వేర్ కిలో మీటర్లు, 1800 ఎకరాల్లో, 5 రెవెన్యూ విలేజెస్లో కవర్ అయ్యిందని తెలిపారు. రీసర్వే ప్రకియలో వార్డు సచివాలయ సిబ్బంది, ముఖ్యంగా అడ్మిన్ సెక్రటరీలు, ప్లానింగ్ సెక్రటరీలు, విఆర్వోలు అందరూ కూడా వాళ్ళ సచివాలయ పరిధిలో ఎన్ని సర్వే నంబర్లు ఉన్నాయి, ఎంత ఏరియా ఉంది, ఎన్ని ప్రాపర్టీ టాక్స్ అసెస్మెంట్ లు ఉన్నాయనే డేటా ఎంట్రీ వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఇటీవలే మనకు డ్రోన్ సర్వే పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఇకనుండి ఫీల్డ్ కి వెళ్లి అక్కడ డేటా తీసుకున్న తర్వాత మళ్లీ సచివాలయానికి వచ్చి కంప్యూటర్ లో ఎంటర్ చేయకుండా ఎక్కడికి అక్కడే ఆన్‌లైన్ డేటా ఎంట్రీ జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వీటిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆర్తో రెక్టిఫైడ్ ఇమేజ్ (ఓ.ఆర్.ఐ) వచ్చిన వెంటనే రీ సర్వేని వేగవంతం చేయడానికి నగరపాలక సిబ్బంది, అలాగే సచివాలయ సిబ్బంది అందరూ కూడా కృషి చేయడం జరుగుతుందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, సుపర్డెంట్లు హసీమ్, రవి, ప్లానింగ్ సిబ్బంది సాయిలీలా, శారధాంబా, జగదీష్ రెడ్డి పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై త్రివిక్రమ అలంకారంలో శ్రీ కల్యాణ వెంకన్న

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ కల్యాణ వెంకన్న నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వర్స్వామి బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఉదయం స్వామివారు త్రివిక్రమ అలంకారంలోని శ్రీ మహావిష్ణువు రూపంలో సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. భక్తులను సన్మార్గంలో నడిపించేందుకు త్రివిక్రమ అవతారంలో సూర్యప్రభ వాహనంపై స్వామివారు దర్శనమిచ్చారు. బలి చక్రవర్తిని సంహరించేందుకు శ్రీ మహావిష్ణువు దశవతారాలలో వామనవతారం ఒకటి రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.వాహనసేవల్లో ఏఈవో మోహన్, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.జూన్ 7న రథోత్సవం బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7.20 గంటలకు స్వామివారి రథోత్సవం వైభవంగా జరుగనుంది.

శ్రీ వకుళ మాత ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి సమీపంలోని పాతకాల్వ (పేరూరు బండపై) వద్ద వున్న శ్రీ వకుళ మాత ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయాన్ని శుద్ధి చేసి, పసుపు, కుంకుమ, చందనం, సీకాయ, కర్పూరం, కిచిలిగడ్డ, కస్తూరి పసుపు, పచ్చాకు తదితరాలతో తయారుచేసిన సుగంధ మిశ్రమాన్ని గర్భాలయ గోడలకు ప్రోక్షణ చేశారు.జూన్ 13న వార్షికోత్సవం జూన్ 13 వతేదీ శ్రీ వకుళ మాత ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అగ్ని ప్రతిష్ట, కలశారాధన, మహా శాంతి హోమం, పూర్ణాహుతి , అమ్మవారి ఉత్సవరులకు అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

జూన్ 7న శ్వేతలో టీటీడీ ఉద్యోగుల పిల్లలకు సనాతన ధర్మంపై అవగాహన

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ ఉద్యోగుల పిల్లలకు జూన్ 7 వతేదీ శ్వేతలో సనాతన ధర్మంపై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు.6 నుండి 10 వ తరగతి చదువుతున్న ఉద్యోగుల పిల్లలకు ఉదయం 9-30 గంటల నుండి సాయంత్రం 5-45 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నారు. శ్రీవేంకటేశ్వరుని దివ్యచరిత్ర, సనాతన ధర్మం, నైతిక విలువలు-ప్రవర్తన, వ్యక్తిత్వ వికాసం, భగవద్గీత, యోగ, ఆచారాలు - వైజ్ఞానిక దృక్పథం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.

"కీకారారణ్యంలా మండల కేంద్రం కార్యాలయం "

పట్టించుకోని అధికారులు - రాత్రిపూట విషపురుగులు
భయం... భయంగా విధులు

విశాలాంధ్ర - బాలాయపల్లి : ప్రజలు,వివిధ సమస్యలపై మండల కేంద్రంలో ఉన్న కార్యాలయంకు వచ్చి కాలినడకన పోయేందుకు భయపడే విధంగా తిరుపతి జిల్లా, బాలాయపల్లి మండల కేంద్రంలో ఉన్న స్త్రీ శక్తి భవనం,ఉపాధిహామి కార్యాలయం ,పాత ఎంపీడీఓ కార్యాలయం ప్రాగణంలో కీకారారణ్యంలా తలపిస్తుంది.ఎంపిడీఓ కార్యాలయంకు సిమెంట్ రోడ్డు వేసిన రోడ్డా...లేక మట్టి రోడ్డు ను .....తలపిస్తుంది.చిన్న పాటి వర్షం వచ్చిన మట్టి రోడ్డు, తేలికపాటి వర్షాలకే బురదమ యమైపోయేన రోడ్డు దర్శనమి స్తున్నాయి.ఇక తహసీల్దారు కార్యాలయం రోడ్డు బురద మయం పట్టించుకోకుండా అధికారులు చోద్యంచూస్తున్నారు.

చెత్తవాహనాలు ఎక్కడా? :- కేంద్ర ప్రభుత్వం చెత్త తీసుకువెళ్లేందుకు వాహనం తోపాటు గ్రీన్ అంబాసిడర్ ని నియమించారు. ఊరులో వీధి సేవకు మాత్రమే పరిమితమై పోయింది.ప్రధానంగా కంపచెట్ల కొమ్మలతో, ఉన్న రోడ్డు సైతం కనబడని రీతిలో చెత్తాచెదారాలతో, నడిచి వెళ్లేందుకు సైతం భయాందోళనలు కలిగిస్తున్నది.

విషపురుగులకు నిలయం :- స్త్రీ శక్తి భవనం,ఎమ్ ఆర్ ఓ కార్యాలయంలోని విష పురుగులు దర్శనమిస్తున్నాయి. దళిత వాడలో ఇళ్ళు చుట్టూ ముళ్ల కంప చెట్లు ఉండడంతో రాత్రి పూట విషపురుగులు సంచరిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయని విధులకు హజరవుతున్నా వారు చెబుతున్నారు.ఈ గ్రామానికి స్వచ్ఛ భారత్" కానీ.....ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిప్రవేశపెట్టిన "వైయ స్సార్ స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంగాని అమలైన దాఖలాలే లేవు.ఎక్కడ చూసిన చెత్త :- కనీసం పెద్ద పెద్ద వ్యర్థాల కుప్పలు జనావాసాల మధ్య ఉండడంవల్ల అనారోగ్యం ఏర్పడుతుంది, శుభ్రంగా ఉంచుకుందాం అని అధికారికంగా అందరికీ చెప్పి ఆ దిశలో పనిచేసే ఎంఆర్ఓ కార్యాలయ కు.వచ్చే విధంగా ఈ రోడ్డు ప్రధాన తారు రోడ్డుకు కలిసే వద్ద వర్షం వచ్చిన ప్రతిసారి నీటితో సదరు ప్రధాన తారు రోడ్డు లోనికి వెళ్లే అవకాశం లేకుండా పోతుంది.విషకీటకాలకు ఆ ప్రాంతం నిలయమైంది. జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి అభివృద్ధికి ఆరోగ్యానికి సహాయపడవలసిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

11న జీ తెలుగులో చార్లీ 777 డ్రామా జూనియర్స్

విశాలాంధ్ర - తిరుపతి : ఇటీవల థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఫన్ అండ్ ఎమోషనల్ డ్రామా చార్లీ 777ని వరల్డ్ ప్రీమియర్ గా జీ తెలుగు చానల్ లో ఈ ఆదివారం ప్రసారం కానందని, అలాగే చిన్న పిల్లల్లోని టాలెంటిని ప్రోత్సహిస్తూ సక్సెస్ ఫుల్ రియాలిటీ షో డ్రామా జూనియర్స్ తదుపరి సీజన్ 6 కూడా వస్తుందని ఆ ఛానల్ ప్రతినిధి వెల్లడించారు. ప్రముఖ నటీనటులు జయప్రద, బాబు మోహన్ శ్రీదేవి విజయ్ కుమార్ ఈ షోకు జడ్జిలుగా వ్యహరించనున్నారన్నారు. తెలుగు టెలివిజన్ చరిత్రలో సీనియర్ హీరోయిన్ జయప్రద మొదటిసారి డ్రామా జూనియర్స్ సీజన్ 6తో బుల్లితెరపై కనిపించి ప్రేక్షకులను అలరించనున్నారన్నారు. చార్లీ 777 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, డ్రామా జూనియర్స్ సీజన్ 6, జూన్ 11న ప్రారంభం అయ్యి, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుందని చెప్పారు.

సర్పంచ్ చొరవతో దశాబ్దాలకల సాకారం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మండలం నందు నూతనంగా ఏర్పాటైన వేముగుంటపాలెం పంచాయితీ పరిధిలో మడఫలం గ్రామంలో పంట కాలువల మీదగా ఇళ్లల్లోకి మరియు పొలాల్లోకి వెళ్ళేందుకు కల్వర్టు లేక దశాబ్దాలుగా ఈ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులను గ్రామ సర్పంచ్ జలదంకి హరిష్మా స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య దృష్టికి తీసుకొని వెళ్ళింది. వైయస్సార్సీపీ నాయకులు దేవారెడ్డి విజయలురెడ్డి, ఇదే విషయాన్ని సంజీవయ్య దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సమస్యకు స్పందించిన ఎమ్మెల్యే 9లక్షల రూపాయల నిధులను కల్వర్టు నిర్మాణం కొరకు కేటాయించారు. ఆ నిధులతో నూతన కల్వర్టు నిర్మాణం పూర్తిచేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన కల్వర్టును ప్రారంభించారు. దశాబ్దాల కలను సాకారం చేయడంతో సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్యకు సర్పంచ్ హరిష్మా వైసీపీ నాయకులు దేవారెడ్డి విజయులురెడ్డి, జలదంకి విజయబాబురెడ్డి మడఫలం నాయకులు మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

చంద్రగిరి కోటలో ఘనంగా ముత్యాలమ్మకు

గ్రామ పొంగళ్ళు-సారె సమర్పించిన పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పట్టణం, రాయల కోట గ్రామంలో వెలసి ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి గ్రామస్తులు గ్రామ పొంగళ్ళు పెట్టారు. ఈ సందర్భంగా అమ్మవారికి చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అమ్మవారికి సారె సమర్పించారు. యువత బాణాసంచా డప్పుల మోతలతో పురవీధులను హోరెత్తించారు. నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. దుశ్యాలవలతో సత్కరించి ఎనలేని అభిమానాన్ని చాటుకున్నారు. ఆలయ అర్చకులు, అభిమానులు అమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ఆమె వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ ధర్మకర్త లేట్ గంగపల్లి భాస్కర్ కుటుంబ సభ్యులు, పూజారి తెలగంశెట్టి సుబ్రమణ్యం (చిన్నబ్బ), రాష్ట్ర కార్యదర్శి హేమాంబరధరరావు, మండల పార్టీ అధ్యక్షుదు సుబ్రమణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ బాషా, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ దుబాసి రామ్మూర్తి, ఐటీడీపీ మండల అధ్యక్షుడు రాకేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సక్కూరి ధనంజయ రెడ్డి, కుంచా మునిచంద్ర, తోట వెంకట్రాయులు, కుంచా కుప్పయ్య, భుద్దాల శీన, పినపెద్ద కుంచా శంకర్,తెలగంశెట్టి రాజేంద్ర, తెలగం శెట్టి జగన్నాథం,కుంచా గిరి, మండలం సుబ్రమణ్యం, మండలం లోక రాయల్,హర్ష రాయల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.మిట్ట గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన సుధా రెడ్డి. చంద్రగిరి గ్రామ దేవత మిట్ట గంగమ్మకు పులివర్తి సుధారెడ్డి మంగళవారం ఉదయం పట్టు వస్త్రాలను సమర్పించారు. బస్టాండ్ టవర్ క్లాక్ వద్ద గల వినాయక స్వామి ఆలయం నుండి మేల తాళాలు,మంగళ వాయిద్యాలు డప్పులు, బాణసంచాలతో పూరేగింపుగా వెళ్ళి మిట్ట గంగమ్మ ఆలయం చేరుకున్న ఆమెకు ఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించి పట్టు వస్త్రాలను తీసుకుని అమ్మవారికి అలంకరింపజేశారు. అనంతరం సుధా రెడ్డికి ధర్మకర్త ఆలయ మర్యాదలతో దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు.

జల జీవన్ మిషన్ కార్యక్రమం రానున్న మార్చి నాటికి 100% పూర్తి కావాలి

గ్రామీణ ప్రాంతాలలో లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టాలి : కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : జల జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి త్రాగు నీటి కొళాయి రానున్న మార్చినాటికి అందించేలా 100% పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి అమరావతి నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, ఢిల్లీ నుండి కేంద్ర ప్రభుత్వ సెక్రటరీ వాణి మహాజన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అధికారులు పాల్గొన్నారు. అనంతం అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో జలజీవన్ మిషన్ ఇంటింటికి త్రాగునీటి అందించే కార్యక్రమం ఇప్పటివరకు 96% పూర్తి చేయగలిగామని అయినా ఇంకా 19 వేల గృహాలకు అందించాల్సి ఉందని నిర్దేశించిన సమయం మేరకు రానున్న మార్చి నాటికి 100% పూర్తి కావాలని అన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి జిల్లాలో 65 శాతంగా వుందని 774 సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్లు నిర్మించాల్సి ఉండగా 630 మాత్రమే ఇప్పటివరకు నిర్మిం చామని అందులో దాదాపు 30 వరకు వర్షాలు గాలి కారణంగా పాడయ్యాయని త్వరగా వాటిని పునరుద్ధరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా సంపద సృష్టిస్తున్నామని, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టాలని పంచాయతీలలో వీలును బట్టి గుర్తించి పూర్తి స్థాయిలో అమలు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ దృష్టి పెట్టాల్సి ఉంటుందని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణ నీటిపారుదల ఇంజనీర్ విజయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీనేత వంకాయల సిద్దులయ్య జన్మదినం వేడుకలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు వంకాయల సిద్దులయ్య జన్మదిన వేడుకలు మంగళవారం ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ నేతలు వంకాయల సిద్దులయ్యకు శాలువాలు కప్పి, గజమాల వేసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పెద్దలు నిండు నూరేళ్ళ సుఖసంతోషాలతో, అష్ట, ఐశ్వర్యాలతో జీవించాలని, శ్రీ జ్ఞానప్రసూనాంబికా దేవి సమేత వాయులింగేశ్వరుని కృపా ఎల్లవేళలా వుండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కోశాధికారి కంఠా రమేష్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి గుమ్మడిపూడి దశరధాచారి, పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉషా, తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, వన్నెకుల సాధికార కమిటీ సభ్యులు మిన్నల్ రవి, ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు వాకర్ల గుర్రప్ప శెట్టి, టౌన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి. నారాయణ, వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్ భాషా, మాజీ రాష్ట్ర తెలుగు విధ్యార్థి సమైక్య కార్యదర్శి ఉమేష్ రావు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, టీఎన్ టీయూసీ అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, మైనారిటీ విభాగం పట్టణ అధ్యక్షులు షేక్. షఫీ, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, తెలుగు యువత పట్టణ ప్రధాన కార్యదర్శి వినయ్, ఎస్సీ సెల్ పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి మెరిమి వెంకటసుబ్బయ్య, యువత నాయకులు సాయి నాయుడు, సోషల్ మీడియా ఇంచార్జి బాలాజీ రెడ్డి, పూల శేఖర్, ధనుంజయ నాయుడు, ప్రవీణ్ చౌదరి, రమేష్, జీవా, మహేష్, శివయ్య, లక్ష్మీ నారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్. లక్కమనేని సాయి తేజ

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా, వెంకటగిరి పట్టణానికి చెందిన... ప్రముఖ సీనియర్ న్యాయవాది, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు. లక్కమనేని కోటేశ్వరరావు ఏ ప్రథమ కుమారుడు... చిరంజీవి లక్కమనేని సాయి తేజ ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నంలో విద్య పూర్తి చేసుకొని.ప్రస్తుతం కాకినాడలోని రంగనాయక మెడికల్ కాలేజీలో రెండవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నారు. పీజీ రెండవ సంవత్సరం వైద్య విద్యలో భాగంగా.రూరల్ గ్రామీణ ప్రజలకు చదువు రీత్యా... వైద్య సేవలు అందించాలి.అందులో భాగంగా డాక్టర్. లక్కమనేని సాయి తేజ నిన్న అనగా న తన తండ్రి తో కలిసి వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అందులో పనిచేసే డాక్టర్లు అందర్నీ కలుసుకొని వైద్య విధులలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్. లక్కమనేని సాయి తేజ "వెంకటగిరి సామాన్యుడు" సోషల్ మీడియాతో మాట్లాడుతూ.తన తండ్రి శ్రీ.లక్కమనేని కోటేశ్వరరావు ఆశయం మేరకు తన వైద్య ఉన్నత విద్య పూర్తి చేసిన తర్వాత వెంకటగిరిలోనే తన వృత్తిని కొనసాగిస్తూ పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తానని అదే తన ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న వెంకటగిరి పట్టణానికి చెందిన... ప్రముఖ రాజకీయ నాయకులు, బందు- మిత్రులు, అనుచరులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు. సాధించిన చిరంజీవి డాక్టర్. లక్కమనేని సాయి తేజ ను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

దాసుకుప్పంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూసర్వే ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఎట్టకేలకు అధికారులు కార్యాచరణలోకి దిగారు.ఇందులో భాగంగా ఆర్అండ్బి డిఈ అమర్నాథ్ రెడ్డి,ఏఈ ఇబ్రాయిల్ ఆధ్వర్యంలో సంబంధిత విఆర్ఓ శేఖర్,సచివాలయ రజిని తదితరుల బృందం మంగళవారం భూ సర్వే చేశారు.ఈ నేపథ్యంలో సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి, దాసుకుప్పం గ్రామ సర్పంచ్ రవి రెడ్డి పర్యవేక్షణలో భూ సర్వే ప్రారంభమయ్యాయి.ఈ నేపథ్యంలో దాసుకుప్పం సబ్ స్టేషన్కు సమీపంలో సర్వే నెంబరు 226 నుంచి 128 వరకు ఉన్న భూముల్లో బైపాస్ ప్రతిపాదిత మార్గానికి సంబంధించి సెంటర్ పాయింట్ను మ్యాప్ ద్వారా సర్వే బృందం పరిశీలించిన జరిపి నిర్ధారించుకున్నారు.స్మశాన వాటిక నుంచి మలుపు తిరుగుతున్న బైపాస్ రోడ్డు ప్రతిపాదిత మార్గం నాగలాపురం మండలం కారని గ్రామానికి సమీపంలో మాజీ ఎమ్మెల్యే హేమలత మామిడి తోపు మీదుగా బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని ఈ సందర్భంగా ఆర్అండ్బి ఏఈ ఇబ్రాయిల్ పేర్కొన్నారు.ఇందులో భాగంగానే నాగలాపురం మండల పరిధికి సంబంధించి బైపాస్ రోడ్డు ప్రతి పాదిత మార్గంలో భూముల సర్వే సంబంధిత సర్వే బృందం పరిశీలన జరిపారు.ఇప్పటికే దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 26 కోట్ల రూపాయలను మంజూరు చేసిన విషయం విధి తమే.దీనిపై స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పలుమార్లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలిసి బైపాస్ రోడ్డు నిర్మాణ ప్రాధాన్యతను వివరించడం జరిగింది.ఈ క్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూర య్యాయి.మంజూరైన నిధులలో 20 కోట్ల రూపాయలు రోడ్డు నిర్మాణానికి,మిగిలిన 6 కోట్ల రూపా యలు భూ సేకరణ పరిహారం కోసం వెచ్చించాల్సి ఉన్నట్టు రోడ్డు భవనాల శాఖ అధికారులు పేర్కొన్నారు.మరో నాలుగు ఐదు రోజుల్లోనే ప్రతిపాదిత దాసుకుప్పం బైపాస్ రోడ్డు మార్గంలో ఎవరెవరి భూములో ఏ మేరకు వస్తుందో సమగ్రంగా సర్వే చేసి గుర్తించనున్నారు.

ఇసుక రీచ్‌లో వ్యక్తి మృతి...

విశాలాంధ్ర-చిట్టమూరు : మండల పరిధిలోని మెట్టు స్వర్ణముఖి నదిలో ఇసుక రీచ్ లో సోమ వారం రాత్రి కోట మండలం రుద్రవరం గ్రామానికి చెందిన దూడల ముత్యాలయ్య (39) ప్రమాదవశాత్తు ఇసుక నీటిగుంటలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మెట్టు స్వర్ణముఖి నదిలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ లో వారి ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మీటర్ లోతు కంటే ఎక్కువ లోతు తీయడం వల్ల ఈ గుంటలలో నీరు ఊటచేరి అధిక లోతు వల్ల దారిన పోయేవారు రాత్రిపూట అదుపుతప్పి నీటి గుంటలో పడి మృతి చెందినట్లు తెలిపారు. ముత్యాలయ్య కోటకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలిపారు.చనిపోయిన ముత్యాలయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు కలరు కూలీ చేసుకుంటూ జీవన సాగిస్తున్నా కుటుంబంలో సోమవారం రాత్రి ముత్యాలయ్య చనిపోవడంతో ఆకుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇసుక రీచ్ లో చనిపోయిన ముత్యాలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

మహిళ కార్మికులకు రక్షణ కల్పించండి

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ , కార్మికులు , ముఖ్యంగా మహిళ కార్మికులకు రక్షణ కల్పించి ఉద్యోగ భద్రత కలిపించల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ నిది.. ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏ ఐ టి యు సి పట్టణ నాయకులు భాషా డిమాండ్. ముఖ్య సమావేశం ఏఐటిసి పట్టణ నాయకులు భాషా అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ ఐ టి యు సి ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈరోజు రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు తమ సొంత రాజకీయ స్వార్థం కోసం జరుగు పోరాటంలో టంగుటూరులో నిన్న జరిగిన అంగన్వాడీ కార్యకర్తను హనుమాయమ్మను దుర్మార్గంగా ట్రాక్టర్ తో గుద్ది చంపడాన్ని ఏఐటియుసి తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ హత్యల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న ఎంత పెద్ద నాయకుడైనా వెంటనే అతనిపైన హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు వైసీపీ ప్రభుత్వం అధికారంలో రావడానికి కీలక పాత్ర పోషించిన ఉద్యోగ స్కీం కార్మికులు కాంట్రాక్ట్ కార్మికుల యొక్క సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఈరోజు రాష్ట్రంలో మహిళా కార్మికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఏ ఐ టి యు సి డిమాండ్ చేస్తున్నది , అధికార ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ విధానాలను ప్రజల మధ్యలో ఉంచి ప్రజలకు ఆమోద విధంగా పనిచేయాలి. అప్పుడే ప్రజలు హర్షిస్తారు అంతేగాని రాజకీయాల పేరుతో రాజకీయ క్రీడలో కార్మిక ఉద్యోగస్తులను పావులుగా వాడుకోపోకండి, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో మహిళా కార్మికులకు ఉద్యోగస్తులకు ఏ ఐ టి యు సి అండగా ఉండి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి పట్టణ నాయకులు భాషా శేఖర్ ధామ్ రెడ్డి నందకుమార్ శేఖర్ ప్రసాద్ గజేంద్ర పాల్గొన్నారు

ఆర్ఎంపీ ఆస్పత్రిపై ఆకస్మికంగా దాడి

-చదివింది డిగ్రీ, చేసేది ఎంబీబీఎస్ వైద్యం

-జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు

విశాలాంధ్ర - కార్వేటినగరం : విచ్చల విడిగా నిర్వహిస్తూ, పేదల జేబులకు చిల్లులు వడేలా వసూలు చేస్తున్న ఆర్ఎంపీ ఆస్పత్రిపై మంగళవారం జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఏలాంటి విద్యార్హత లేకుండా పుట్టగొడుగుల్లా వెలసిన ఆర్ఎంపీ వైద్యులపై ఉక్కుపాదం మేపినట్లు తెలిపారు. ఇందులో భాగంగా కొల్లాగుంట చెక్ పోస్టు వద్ద ఆర్ఎంపీ వైద్యులుగా చలామణి అవుతున్న మురళీని అదుపులోకి తీసుకుని అతను వాడుతున్న మందులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. విద్యాఅర్హత ఏమో డిగ్రీ. ఎంచుకున్న వృత్తి ఏమో డాక్టర్. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా దొరకనటువంటి మందులు కూడా ఆర్ఎంపీల వద్ద ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలిక పాటి వ్యాధులకు కూడా హైడోస్ మందులు వేసి ఎక్కువ మోతాదులో పీజులు వసూలు చేస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు తమస్థాయికి మించి వైద్యులు అందిస్తున్నారని తెలియడంతో ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగిందన్నారు. రోగులకు ఎక్కువ డోసులు ఉన్న మందులు వాడటం వల్ల సైడ్ ఎఫెక్టు వస్తుందని తెలిపారు. ప్రజలు కూడా ఎంబీబీఎస్ వైద్యుల వద్దే ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని, దానికి పంపి స్థలకాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీ వైద్యులపై ఉక్కుపాదం మోపి ఆస్పత్రులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అదే విధంగా కొల్లాగుంట చెక్ పోస్టు వద్ద మురళీ నిర్వహిస్తున్న ఆస్పత్రిని సీజ్ చేసి జిల్లా ఉన్నత అధికారులకు ఆయనపై ఫిర్యాధు చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట పలు వైద్యాధికారులు ఉన్నారు.

తుమ్మలగుంట.. చెంచువారి కాలనీ జాతర

గంగమ్మకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పణ

ఆత్మీయ స్వాగతం పలికిన కాలనీ ప్రజలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట చెంచువారికాలనీ జాతర సందర్భంగా గంగమ్మకు చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పించారు. మంగళవారం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి చెంచువారికాలనీ ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఆత్మీయంగా స్వాగతం పలికారు. గంగమ్మ ఆలయం వద్దకు చేరుకున్న మోహిత్ రెడ్డి నుంచి తిరుపతి రూరల్ మండలం జెడ్పీటీసీ రత్నమ్మ దంపతులు సారె అందుకున్నారు. అనంతరం మోహిత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని గంగమ్మతల్లిని ప్రార్థించినట్లు తెలియజేశారు.

బిజెపి కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర - పలమనేరు : భారతీయ జనతా పార్టీ పలమనేరు నియోజకవర్గ కార్యవర్గ సమావేశంను అసెంబ్లీ కన్వీనర్ గౌనివారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పలమనేరులోని బిజెపి కార్యాలయంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుత్తా నారాయణ స్వామి నాయుడు విచ్చేసి వారి చేతుల మీదుగా నియోజకవర్గ పరిధిలోని సీనియర్ నేతలకు సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారి 9 సంవత్సరాల పరిపాలన గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తెలియజేయాలని కోరారు. అనంతరం అసెంబ్లీ కో కన్వీనర్ గా కమటం ఉమాపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లారాష్ట్ర స్థాయి నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు పలమనేరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల నుండి మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,ఇన్చార్జులు, వివిధ మోర్చా నాయకులు శక్తి కేంద్ర ప్రముఖులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రతి గడపకు మహిళా పోలీస్ కార్యక్రమం

- జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో మహిళల రక్షణ కోసం ప్రయోగాత్మకంగా ప్రతీ గడప కి మహిళా పోలీస్ కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం పై మంగళవారం చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో మహిళా పోలీసులకు వర్క్షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల భద్రత వారి రక్షణే ధ్యేయంగా త్వరలో మొదలుపెట్టే "ప్రతీ గడపకి మహిళా పోలీస్" కార్యక్రమంలో బాగంగా కార్యక్రమం యొక్క విధి విధానాల గురించి ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా రూపొందించిన యాప్ గురించి దాని యొక్క పని తీరు, ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపై వివరించారు. మహిళల భద్రత వారి రక్షణ కొరకు మహిళా పోలీసులు గడప గడప కి వెళ్లి మహిళలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అనేదాని గురించి తెలుసుకొని చిత్తూరు పోలీసులు రూపొందించిన యాప్ లో పొందుపరిచి ఏదైనా సమస్యలు నమోదైతే దానిని పరిష్కరించే దిశగా అడుగులు వేయాలనే ఉద్దేశంతో మొదలుపెట్టిన ఈ కార్యక్రమంలో మహిళా పోలీసుల పాత్ర ఎంతో కీలకం కానట్లు చెప్పారు. మహిళా పోలీసులు తమ కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ మధ్య కాలంలో గృహిణిలను లక్ష్యంగా చేసుకొని సైబర్ మోసగాళ్ళు సైబర్ నేరాలు చేస్తున్నారని కనుక ప్రతి గడపకి వెళ్ళిన సమయంలో వారికి సైబర్ నేరాల గురించి కూడా అవగాహన కల్పించాలని, మహిళల పై జరిగే ఇతర నేరాల గురించి ప్రతి మహిళకు వివరించి, వారిని చైతన్య పరిచి వారు ఎలా జాగ్రత్త పడాలి అనే దాని పై కూడా వారికి క్లుప్తంగా వివరించాలని ఎస్పీ వివరించారు. యాప్ వాడకం అందులో ఎలాంటి సందేశాలు ఉన్న నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో త్వరలో ప్రారంభించబోయే "ప్రతీ గడపకి మహిళా పోలీస్" కార్యక్రమం జయప్రదం అవ్వడానికి తాము శాయశక్తుల కృషి చేస్తామని ఈ సందర్భంగా మహిళా పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ రాజశేఖర్, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. ప్రభాకర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ ఎస్.ఇ.బి. శ్రీలక్ష్మీ, దిశా డి.ఎస్పీ జె.బాబు ప్రసాద్, ఎస్.బి. డి.ఎస్పీ శ్రీనివాస రెడ్డి, ఎస్సీ ఎస్టీ సెల్, ట్రాఫిక్ డి.ఎస్పీ విష్ణు రఘువీర్, పట్టణ ఇన్స్పెక్టర్లు భాస్కర్, మద్దయ్యచారి, దిశా ఇన్స్పెక్టర్ బాలయ్య, ఆర్.ఐ. అడ్మిన్ నీలకంటేశ్వర రెడ్డి, దిశా ఎస్.ఐ. నాగసుజన్య మహిళా పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

ఖజానాశాఖ అధికారిపై డిఆర్ఓకు ఫిర్యాదు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా ఖజానా శాఖ అధికారి రామ చంద్ర తన దగ్గరకు వివిధ సమస్యలపై కలసేందుకు వచ్చే ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని ఫ్యాప్టో నాయకులు డిఆర్ఓ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ రాజశేఖర్ ను కలిసి తమ ఫిర్యాదును అందజేశారు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలపై తాము ప్రాతినిధ్యం చేయడానికి వెళ్ళినప్పుడు , సమస్యలను పట్టించుకోకుండా వెటకారపు మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. ఆయన తీరు మారకపోతే తాము ఆందోళన చేపడుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా చీలాపల్లి సిఎంసి ఆసుపత్రిలో ఉద్యోగులకు హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా మెడికల్ బోర్డులో మెడికల్ రీయంబర్స్మెంట్ కు సంబంధించి అనవసరంగా కొర్రీలు వేసి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. జిల్లాలోని టీచర్లు అందరి సర్వీసు రెగ్యులరైజేషన్ జాబితాలను, సీనియార్టీ జాబితాలను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు టీచర్ పోస్టులు బ్లాక్ చేయడం వల్ల బదిలీ కౌన్సిలింగ్ లో సీనియర్ టీచర్లకు తీవ్ర నష్టం జరుగుతున్నదని తెలిపారు అన్ని శాఖలలోని ఉద్యోగులు,పెన్షనర్ల సమస్యల గురించి చర్చించదానికి వీలైనంత త్వరగా సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు కార్యక్రమంలో ఫ్యాప్టో రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ చిరంజీవి తో పాటు జిల్లా ఫ్యాప్టో నాయకులు పాల్గొన్నారు.

అక్రమ సారా వ్యాపారాలకు స్వస్థి పలకండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: అక్రమ సారా అమ్మకాలు, తయారీలకు స్వస్థి పలికి సమాజంలో గౌరవంగా జీవనం గడిపేందుకు సహకరించాలని ద్వామా పీడీ తులసీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పరివర్తన 2.0 కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని పీడీ మాట్లాడుతూ అక్రమ సంపాదనకు అలవాటు పడి జీవితాలను గుల్ల చేసుకోకండని హితవు పలికారు. అనంతరం ఏఈఎస్ ఆయెూష బేఘం మాట్లాడుతూ సారా తయారీని కుటీర పరిశ్రమలుగా చేసుకుంటూ పోలీస్ కేసుల్లో చిక్కి కోర్టు మెట్లు ఎక్కి ఆర్థికంగా వెనుక బడి పోతున్నారని, సారా తయారీని వీడి ప్రభుత్వం అందిస్తున్న సున్న వడ్డీ రుణాలను తీసుకుని పాడిఆవులు, దుఖాణాలు, వంటి వాటిపై పెట్టుబడి పెట్టి ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం మండలంలోని గోఫిశెట్టిపల్లి, కొటార్వేడు, రాజులకండ్రి, ఎర్రమరాజుపల్లి, గాజంకి గ్రామాల నుంచి వచ్చిన 85 మంది సభ్యులు హజరు కాగా అందులో 55 మంది పాడి ఆవులు, 8 మంది మేకలు, 11 మంది గొర్రెలు, ఇద్దరు కిరాణషాపు, 9 మంది ఇతర రుణాల కోసం రుణం కావాలని కోరి నట్లు పేర్కొన్నారు. దీంతో స్పందించిన పీడీ వెంటనే సున్నావడ్డీ కింద ప్రభుత్వం అందించే రుణాలను సక్రమంగా చెల్లించుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ ఏసీడీ రవికుమార్, ఇండియన్ బ్యాంకు ఎల్డీ ఎం. ఇండియన్ బ్యాంకు మేనేజర్ మనోజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహులు, సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీడీవొ మోహన మురళీ, ఏపీఎం విజకుమార్ పలువురు పాల్గొన్నారు.

వెదురుకుప్పం ఎస్టై లోకేష్ వీఆర్కు బదిలీ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని స్థానిక ఎస్సై లోకేష్ ను వీఆర్ కు బదిలీ చేసినట్లు కర్వేటినగరం సిఐ చంద్రశేఖర్ మంగళవారం చెప్పారు. ఇటీవల అధికార దర్పం ఉపయోగించి నకిలీ పిర్యాదు సృష్టించి నలుగురు జర్నలిస్టుల పై కేసు నమోదు చేశారు. ఇదే విషయం పైఏపీయూడబ్ల్యూజే నాయకులు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డికి పిర్యాదు చేసిన విషయం విదితమే. ఈక్రమంలో ఈనెల 5 వ తేదీన దళిత యువకుడు రామ్మూర్తి(24)ను పోలీస్టేషన్ కు తీసుకెళ్లి విచక్షణారహితంగా కొట్టి గాయపరిచారని బాధితుడు పిర్యాదు చేసారు. దీని విషయమై ప్రజా సంఘాలు,దళిత సంఘాలు పెద్ద ఎత్తున స్పందించి సోషల్ మీడియా ద్వారా ఎస్సై పై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. దీంతో మంగళవారం ఎస్సై లోకేష్ ను వీఆర్ కు బదిలీ చేసారని చెప్పారు. వెదురుకుప్పం ఇంచార్జి ఎస్సై గా శ్రీరంగరాజపురం ఎస్సై షేక్షావలి కి బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. కాగా ఎస్సై లోకేష్ పనితీరుపై సమగ్ర విచారణ నిమిత్తం శాఖాపరమయిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

వైభవంగా గంగ జాతర మహోత్సవం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం పేరావాండ్లపల్లి లో విరుపాక్షమ్మ జాతర మహోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు దీపారాధన చేసి పొంగళ్ళు నివేదించి మొక్కలు చెల్లించారు. ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

బంగారమ్మకు ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : గ్రామ దేవత శ్రీ బంగారు అమ్మకు మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనభాగం కల్పించారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల బదిలీల్లో అన్ని ఖాళీలు ప్రదర్శించాలి : ఫ్యాప్టో

విశాలాంధ్ర -చిత్తూరు : టీచర్ల బదిలీ కౌన్సిలింగ్లో అన్ని ఖాళీలను పారదర్శకంగా ప్రదర్శించాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ చిరంజీవి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం చిత్తూరు లోని స్థానిక ఎన్జీవో భవనం నందు ఫ్యాప్టో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిరంజీవి మాట్లాడుతూ టీచర్ల బదిలీ ప్రక్రియ ఒక ప్రహసనంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు సీనియర్ టీచర్లకు కూడా సరైన స్థానాలు లభించని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీలు బ్లాక్ చేయకుండా, అన్నీ ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. టీచర్ల ను భోధనకే పరిమితం చేయాలని , బోధనేతర పనులను నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే దశల వారీ ఉద్యమాలను విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు మునాఫ్, రమేష్, దేవరాజులు రెడ్డి, రమణ, కిరణ్,నాద ముని ,రామ చంద్రయ్య, తదితరులతో పాటు గంటా మోహన్, చెంగల్ రాయ మందడి అంజనేయులు, మదన్ మోహన్ రెడ్డి,కుమార్ యాదవ్, భాషా,దక్షిణా మూర్తి,తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం

విశాలాంధ్ర - పుంగనూరు: ప్రముఖ వ్యాపారవేత్త బడుగు బలహీన వర్గాల నేత రాష్ట్ర యువ నాయకులు రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న నేత రామచంద్ర యాదవ్ మంగళవారం రోజున కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా ములబాగుల తాలూకా లింగాపురం గ్రామంలో ఉన్న ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం ఆలయ కమిటీ వారికి అందజేయడం జరిగింది అలాగే ఆ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతిగా 68 వేల రూపాయలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రామచంద్ర యాదవ్ మంచి మనసుతో మా గ్రామ ఆలయం అభివృద్ధికి లక్ష రూపాయలు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతకు 68 వేల రూపాయలు విరాళం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు గ్రామస్తుల అందరి ఆశీర్వాదం ఆయనకు ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు రామచంద్ర యాదవ్ ఏ కార్యక్రమం చేపట్టిన విజయవంతం అయ్యేవిధంగా ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ సి వై టీం సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని స్కంద పుష్కరిణి సమీపము వద్ద కుమారగిరి కొండపై వెలసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కొందరు భక్తులు కావళ్ళు ఎత్తి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు కుమార్ ఆచారి, పయని రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో కార్మికులకు రూ.20వేలు వేతనం ఇవ్వాలి

- మాజీ ఎంపీ చింతా మోహన్ డిమాండ్

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీ పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి రూ. 20 వేల కనీస వేతనం ఇవ్వాలని తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ డిమాండ్ చేశారు. శ్రీసిటీలోని పరిశ్రమల్లో కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ మంగళవారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ శ్రీసిటీ ఏర్పాటయ్యి 15 సంవత్సరాలు అవుతున్న నేటికీ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని విమర్శించారు. స్థానికులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని లక్ష్యంతో రైతుల నుంచి శ్రీసిటీ సెజుకు ఏడు వేల ఎకరాలు,మేనకూరు సెజ్కు మూడు వేల ఎకరాలు,ముత్తుకూరు సెజ్కు పదివేల ఎకరాలు సేకరించి పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేస్తే, నేడు ఆ పరిశ్రమలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారే ఉన్నారని స్థానికులకు సరైన ఉపాధి లభించడం లేదని వాపోయారు. శ్రీసిటీలో కార్మికుల చేత ఎక్కువ సమయం పనిచేయించుకుని,తక్కువ వేతనం ఇస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తద్వారా ఇక్కడ మానవ హక్కుల ఉల్లంఘన ఏదేచ్ఛగా జరుగుతోందని వ్యాఖ్యనించారు. రాష్ట్రంలో పప్పు,ఉప్పు నుండి అగ్గిపెట్టె వరకు నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతుంటే, శ్రీ సిటీలోని కార్మికులకు మాత్రం చాలీచాలని జీతాలు ఇస్తూ పరిశ్రమల యాజమాన్యాలు వారి కడుపును కొడుతుందన్నారు. ఇప్పటికైనా శ్రీ సిటీ లోని పరిశ్రమల యాజమాన్యాలు స్పందించి కార్మికులకు 20 వేల రూపాయల కనీస వేతనాన్ని ఇవ్వాలని కోరారు. ఈ మేరకు శ్రీ సిటీ పరిశ్రమల వర్గాలకు తాను ఆగస్టు 15 వరకు గడువు విధిస్తున్నట్లు తెలిపారు. అప్పటికి కనీస వేతనం అమలు కాకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేంద్ర నాయుడు, శ్రీరామచంద్రారెడ్డి, యార్లపల్లి గోపి, చిరంజీవి, వెంకటేష్ గౌడ్,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్ నిర్మాణ స్థలం పరిశీలన

విశాలాంధ్ర - పుంగనూరు:-సదుము మండల కేంద్రంలో వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి సుమారు రెండు కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడంతో నిర్మాణం చేపట్టడం కోసం మంగళవారం రోజున సోషల్ వెల్ఫేర్ ఈ ఈ శివప్రసాద్ డి ఈ జయ కుమార్ సదుం జెడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి ఎంపీపీ ఎల్లప్ప స్థలం పరిశీలన చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ఈ ఈ శివ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటు చేయడం జరుగుతున్నది అన్నారు వెంటనే పనులు ప్రారంభించి నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి సహాయకులు మురళీకృష్ణ రెడ్డి వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ వర్షిత మండల కన్వీనర్ ప్రకాశ్ రెడ్డి ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏనుగులు దాడిలో మామిడి చెట్లు ధ్వంసం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ పరిధిలో సోమవారం రాత్రి ఏనుగులు పంట పొలాల్లో మామిడి చెట్లను ధ్వంసం చేశాయి. రైతు టి. ఎస్ ఖాదర్ భాష పొలంలో ఏనుగులు మామిడి చెట్లను ధ్వంసం చేసి పొలం చుట్టూ కంచికి వేసిన రాతి కూసాలను ధ్వంసం చేశాయి. మామిడికాయలు కోసే సమయంలో ఏనుగుల దాడితో పంట నష్టపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామనిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏనుగుల దాడిలో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

మే 7న ముంబైలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - తిరుపతి : ముంబైలోని ఉల్వే ప్రాంతంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం జూన్ 7వ తేదీ ఉదయం శాస్త్రోక్తంగా భూమి పూజ జరుగనుంది. బుధవారం ఉదయం 6-30 గంటల నుండి 7-30 గంటల మధ్య మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏక్నాథ్ సిండే, ఉప ముఖ్య మంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్, టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బా రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి వేద మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ నిర్వహంచనున్నారు. ముంబై లో శ్రీవారి ఆలయ నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం టీటీడీ కి 10 ఎకరాల భూమి కేటాయించింది. ఈ భూమిలో దాదాపు రూ 100 కోట్లతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మించడానికి రేమాండ్స్ కంపెనీ అధినేత గౌతమ్ సింఘానియా ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. భూమి పూజ కార్యక్రమంలో ఆయన కూడా పాల్గొననున్నారు.

గొబ్బిళ్లకొట్టూరులో స్విమ్స్ పింక్‌బస్ వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - పలమనేరు: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రి ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా, పలమనేరు పట్టణం గొబ్బిళ్ళ కొట్టూరు గ్రామం నందు ప్రత్యేకించి మహిళల కోసం 142వ పింక్ బస్ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిభిరాన్ని 06.06.2023వ తేది మంగళవారం ఉదయం 10.00 గం.లకు పింక్ బస్‌ను క్యాంపును ప్రారంభించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. ఈ పింక్ బస్ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యం ప్రధానాంశంగా భావించి మహిళలకు ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకై మహిళా వైద్య సిబ్బందిచే నిర్వహిస్తున్న పింక్ బస్ క్యాంప్‌ను రంగరాజు ప్రొపరేటర్ రంగ వర్నిఛర్ హెరామ్ సీడ్స్ వారి తండ్రిగారైన కీ.శే .గోవిందన్ జ్ఞాపకార్థం ఈ వైద్య శిభిరంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రంగరాజు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహకులు మాట స్లాడుతూ... మహిళల ఆరోగ్యం కోసం క్యాంపు నిర్వహణకు అంగీకరించి, క్యాంపును ఏర్పాటు చేసినందుకు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. బి.వెంగమ్మ కి, పింక్ బస్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రతి మహిళ ఆరోగ్యంగా వుండాలని క్యాన్సర్ వ్యాధిని మొదట దశలో గుర్తించడం ద్వారా నివారణ సాధ్యమని స్విమ్స్‌లో అన్ని రకాల క్యాన్సర్లకు మెడికల్, సర్జికల్, రెడియేషన్, ఆంకాలజీ విభాగాలతో రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన హాస్పిటల్‌గా అందరికి వైద్య సౌకర్యాలు అందిస్తున్నదని తెలియజేశారు. ఈ పింక్ బస్ నందు మొబైల్ మామోగ్రఫీ, గర్భాశయ ముఖద్వార పరీక్షలు, పాప్‌స్మియర్, నోటి పరీక్షలు,అల్ట్రాసౌండ్, అత్యాధునిక వ్యాధి నిర్ధారిత పరికంముల ద్వారా బ్రెస్ట్, ఓరల్ క్యావిటీ మరియు గర్భాశయ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ అవగాహనా పుస్తకాలను క్యాంపుకు విచ్చేసిన మహిళలకు అందించడం జరిగింది. ఈ క్యాంపు నందు 97 మంది మహిళలకు పింక్ బస్ ద్వారా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ శిభిరంకు స్విమ్స్ వైద్యులు డా.జనీష శర్మ, డా.హిందు ప్రశాంతి, డా.ఆలీష, డా.విద్య సంహిత, డా.యతశ్వి, డా.ఎ.వి.చైతన్యభాను, ఎ.డి.(పిఆర్స్) వి.రాజశేఖర్, స్విమ్స్ వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, పి.ఆర్.ఓ. కార్యాలయసిబ్బంది, ఎం.ఎస్.డబ్ల్యూ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

వార్డుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కురుగొండ్ల

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణము, 2వ వార్డు, బంగారు పేట బిసి కాలనీ నందు "మన వార్డు-మన కురుగొండ్ల" కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకొంటున్న మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో వీరితో పాటు వెంకటగిరి పట్టణ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, 2వ వార్డ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గ్రీన్ ప్యానెల్ ఆధ్వర్యంలో ఉచితంగా మొక్కలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రౌతుసూరమాల సమీపంలో గల గ్రీన్ ప్యానెల్ పరిశ్రమ ఆధ్వర్యంలో రైతులకు ఉచింతగా మొక్కలు అందజేయనున్నట్లు పరిశ్రమ యాజమాన్యం తెలియచేసింది. ఈ మేరకు వారు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ వద్ద ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో క్లోనింగ్ పద్ధతి ద్వారా ఉత్పత్తి చేసిన జామాయిల్, తైలం మొక్కలు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. తమ పరిశ్రమకు 5కి.మీ, పరిధిలో ఉన్న రైతులకు ఉచితంగా... ఆపై వంద కిలోమీటర్ల పరిధిలో ఉన్న రైతులకు రాయితీపై మొక్కులు అందజేస్తామని ఈ ప్రకటరలో వారు తెలిపారు. మరిన్ని వివరాలకు 910088867 లేదా 8700493301 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

గుడి పక్కనే మద్యం దుకాణం

ఇబ్బందులు పడుతున్న జనం

విశాలాంధ్ర-తొట్టంబేడు: గుడి పక్కనే మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. ఇలా చేయడం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస నిబంధనలు పట్టించుకోకుండా ఎస్ఈబీ అధికారులు తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణం ఎత్తి వేయాలని డిమాండు చేస్తున్నారు. ఈ సమస్యను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి దృష్టికి పలు పర్యాయాలు తీసుకెళ్లినా ఫలితం మాత్రం శూన్యం.శ్రీకాళహస్తి పట్టణ శివారులోని బంగారమ్మకాలనీ వద్ద పిచ్చాటూరు ప్రధాన రహదారి పక్కనే చాలా ఏళ్లుగా నాగాలమ్మ గుడి ఉంది. మహిళలు ఇక్కడ నిత్యం పూజలు నిర్వహిస్తుంటారు. బంగారమ్మకాలనీ వాసులు ఇటీవలనే నాగాలమ్మ గుడికి సొంత ఖర్చులతో సొబగులు దిద్దారు. ఇక ఇక్కడ ఆలయంతో పాటు నివాస గృహాలు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నాగాలమ్మగుడికి వంద మీటర్ల దూరం లోపే ప్రభుత్వ మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. దుకాణం పక్కనే ఒకవైపు నాగాలమ్మ గుడి... మరోవైపు నివాస గృహాలు ఉన్నాయి. నిబంధనలు పాటించకుండా గుడి పక్కనే... నివాస గృహాల మధ్యం దుకాణం ఏర్పాటు చేదయం వెనుక రాజకీయ నేతల హస్తం ఉందనే ఆరోపణ బలంగా ఉంది. ఇళ్ల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వలన మహిళలకు రక్షణ లేకుండా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఈబీ అధికారులకు స్థానికులు పలు పర్యాయాలు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మద్యం దుకాణం ఇక్కడ ఏర్పాటు చేశామని... తమ చేతుల్లో ఏమీ లేదని వారు తేల్చి చెబుతున్నారు. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి బంగారమ్మకాలనీలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణం వేరే చోటుకు మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

వేరుశెనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - యర్రవారిపాళ్యం : ఎర్ర వారి పాలెం మండలంలో రైతులకు పంపిణీ కోసం ఆర్ బి కే లలో వేరుశెనగ విత్తనాలు మండలంలోని 11 ఆర్ బి కే లలో 750 క్వాంటల్ వేరుశెనగ విత్తనం రైతులకు పంపిణీ కోసం అందుబాటులో ఉంది. అవసరమైన రైతులు వన్ బి ఆధార్ తీసుకువచ్చి డి కృష్ణ యాప్ లో బయోమెట్రిక్ ఆధారంగా ఆర్.బి.కె స్టాఫ్ వద్ద నమోదు చేసుకోవాలి. రైతుకు 30 కిలోల బస్తాల ధర రూ. 1674/- పడుతుంది అని వ్యవసాయ అధికారి జి ఖాదర్ బాషా తెలిపారు.

పలుకుబడి ఉంటేనే అతిథి గృహాల్లో గదులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దక్షిణ కాశీగా ఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి క్షేత్రంలో ముక్కంటి ఆలయానికి సంబంధించిన అతిథి గృహాల్లో గదులు దొరకాలంటే పలుకుబడి ఉండాల్సిందే. ముక్కంటి ఆలయానికి సంబంధించి జ్ఞానప్రసూనాంబ సదన్, త్రినేత్ర అతిథి గృహం, భక్తకన్నప్ప సదన్, భరద్వాజ సదన్ తో పాటు లోబావిలో ఓ అతిథి గృహం ఉంది. శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి వచ్చే భక్తులు... ఆలయానికి సంబం ధించిన అతిథి గృహాల్లో ఉండటానికి మక్కువ చూపుతారు. ఇందుకు కారణం విశ్వాసం. అంతేగాకుండా ప్రైవేటు లాడ్జీలతో పోల్చుకుంటే ఇక్కడ అద్దె తక్కువ. మెరుగైన వసతులు ఉంటాయి. ఈ కారణాలతో భక్తులు వీటిలో ఉండాలనుకుంటారు. అయితే అతిథి గృహాల్లో పని చేసే ఉద్యోగులు పలుకుబడి ఉన్నవారికి మాత్రమే గదులు ఇస్తుంటారనే బలమైన విమర్శ ఉంది. సామాన్య భక్తులు ఎవరు వెళ్లినా... 'గదులు ఖాళీ లేవు' అనే సమాధానం వస్తుంటుంది. దీంతో సామాన్య భక్తులు ప్రైవేటు లాడ్జీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇదే అదనుగా ప్రైవేటు లాడ్జీల వారు భక్తులను దోచుకుంటున్నారు. ఈ విషయం ఆలయ అధికారులకు తెలిసినా... తగు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. సామాన్య భక్తుల సమస్యలను, నమ్మకం దృష్టిలో ఉంచుకుని ఆలయ అతిథి గృహాల్లో సామాన్య భక్తులకు కూడా గదులు కేటాయించే విధంగా ఉద్యోగులకు తగు సూచనలు ఇవ్వాల్సి ఉంది. ఒకవేళ అధికారుల ఆదేశాలు ఉల్లంఘిస్తే వారిపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

'రాజీవ్‌నగర్' కథ కంచికేనా ?

-డా.యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అధికార వ్యవస్థలను అడ్డు పెట్టుకొని ప్రజా సంపదను దోచుకోవడంలో ఆరితేరిన దోపిడీ దారులకు కల్పతరువుగా మారిన రాజీవ్‌నగర్ అక్రమాల విచారణ కథ కంచికి చేరినట్లేనా అని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ప్రశ్నించారు.గూడు లేక ఇబ్బందులు పడుతున్న శ్రీకాళహస్తి పట్టణ పరిధిలోని దిగువ మధ్యతరగతి మరియు పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించే ఉద్దేశంతో 2006-07 సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం శ్రీకాళహస్తి పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో రాజీవ్ నగర్ పేరుతో ఏడు వేల మంది లబ్ధి దారులకు సరిపడా ఇంటి స్థలాలను పంపిణీ చేయడంలో కొందరు అక్రమార్కులు చేతివాటం చూపడం వాస్తవమా ? కాదా ? అని ఉమేష్ ప్రశ్నించారు.గత నాలుగు సంవత్సరాలుగా రాజీవ్‌నగర్ పరిసర ప్రాంతాలలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కావడం జోరందుకుందని, ఇలా ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై కనీస చర్యలు లేకపోవడం కారణంగానే అక్రమార్కులు తమ దోపిడీని యధేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఉమేష్ ఆరోపించారు.సుమారు ఐదు వందల కోట్లకు పైగా విలువ కలిగిన రాజీవ్‌నగర్ టౌన్ షిప్ ఇంటి పట్టాల పంపిణీలో జరిగిన అవకతవకల కారణంగా కోట్ల రూపాయలు దోచుకున్న దళారులను పట్టుకోవాల్సిన రెవెన్యూ, పురపాలక మరియు పోలీసు శాఖలు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో పనిచేసే చిరుద్యోగిని పట్టుకొని చేతులు దులుపుకోవడం విచారణ తీరుపై అనుమానం కలిగిస్తోందని ఉమేష్ పేర్కొన్నారు.పేదల సొంతింటి కలను సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నించిన దోపిడీ దారులను అరెస్టు చేసి, ప్రభుత్వ సంపదను కాపాడటానికి రెవెన్యూ మరియు పురపాలక శాఖలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఉమేష్ డిమాండ్ చేశారు.ఇంత పెద్ద కుంభకోణం విచారణను తాలూకా స్థాయి అధికారుల చేతుల్లో పెట్టి మమ అనిపించడం అత్యంత బాధ్యతారాహిత్యం అని ఉమేష్ దుయ్యబట్టారు.రాజీవ్‌నగర్, ట్రైలర్స్ కాలనీ, నాయీ బ్రాహ్మణుల కాలనీ మరియు జగనన్న కాలనీలోని ఇంటి స్థలాలు మరియు పక్కా ఇళ్ళ మంజూరులో కూడా అవినీతి, అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై కూడా ఉన్నతస్థాయి విచారణ జరిగేలా చేసి, దోపిడీ దారుల ఆటకట్టించడానికి ఇంటింటి సర్వే చేయించేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఉమేష్ డిమాండ్ చేశారు.

సింగమాల సురేష్ కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన వై ఎస్ ఆర్ సి పి నాయకుడు సింగమాల సుబ్బరామయ్య కుమారుడు సింగమాల సురేష్ కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి దళిత కాలనీకి చెందిన వై ఎస్ ఆర్ సి పి నాయకుడు సింగమాల సుబ్బరామయ్య కుమారుడు సింగమాల సురేష్(30)క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి10 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వైయస్సార్సీపి రైతు విభాగం జిల్లా కార్యదర్శి తాటిపర్తి శంకర్ రెడ్డి, సర్పంచ్ మల్లం కృష్ణయ్య, ఎంపీటీసీ తోటి ప్రభాకర్, రెడ్డిపల్లి సర్పంచ్ వేంపల్ల సురేంద్ర యాదవ్, ఉడమలపాడు సర్పంచ్ దాసరి మనోహర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నందిమంగళం దళితవాడ స్మశానికి దారి కల్పన

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండల పరిధిలోని మంగళ వారం మధ్యాహ్నం సమయంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్య క్షులు సుధాకర్ నందిమంగళ దళితవాడ గ్రామంలో గత 20 సంవత్స రాలుగా సమస్యలో ఉన్న స్మశానానికి దారి కల్పించాలని పుత్తూరు తాసి ల్దార్ కి ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి తమ గ్రామంలో స్మశాన దారి సర్వే చేసి గ్రామస్తులకు ఎలాంటి సమస్య లేకుండా స్మశానానికి దారి సమస్యను పరిష్కరించారు ఇంటర్నేషనల్ హ్యూమన్ రేట్స్ నాయకు లకి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ శాఖ బృందం సర్వేరు వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

బాలుర గురుకులంలో 6,7,8,9 తరగతులలో ప్రవేశానికి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో 6,7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి సంబంధించి ప్రవేశ పరీక్ష గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు సంబంధిత బాలుర గురుకుల ప్రధాన ఆచార్యులు శ్రీనివాసులు పేర్కొన్నారు.7,8,9 తరగతులకు సంబంధించి కేవలం ఆంగ్లం మాధ్యమంలో చదువుకున్న విద్యార్థులు మాత్రమే ఇందుకు అర్హులు అన్నారు.దరఖాస్తులు 2023 జూన్ 6వ తేదీ నుంచి 12వ తేదీ వరకు అవసరమైన వారు పని వేళల్లో బాలుర గురుకుల పాఠశాలలో పొందవచ్చును అన్నారు.పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 12వ తేదీ లోపల పాఠశాలకు సమర్పించాలన్నారు.2023 జూన్ 20వ తేదీన ఉదయం 11:30 నుంచి 12:30 వరకు బాలుర గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇందులో వచ్చిన మార్కులు,రిజర్వేషన్ ఆధారంగా 6,7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాల కోసం మొబైల్ నెంబరు 986613602 ను సంప్రదించాలన్నారు.

జూన్ 7న ముంబైలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - తిరుపతి : ముంబైలోని ఉల్వే ప్రాంతంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం జూన్ 7వ తేదీ ఉదయం శాస్త్రోక్తంగా భూమి పూజ జరుగనుంది.బుధవారం ఉదయం 6-30 గంటల నుండి 7-30 గంటల మధ్య మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏక్‌నాథ్ సిండే, ఉప ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్, టీటీడీ చైర్మన్ శ్రీ వైవి.సుబ్బా రెడ్డి, ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డి వేద మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ నిర్వహించనున్నారు. ముంబై లో శ్రీవారి ఆలయ నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం టీటీడీ కి 10 ఎకరాల భూమి కేటాయించింది. ఈ భూమిలో దాదాపు రూ 100 కోట్లతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మించడానికి రేమాండ్స్ కంపెనీ అధినేత గౌతమ్ సింఘానియా ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. భూమి పూజ కార్యక్రమంలో ఆయన కూడా పాల్గొననున్నారు.

చంద్రగిరి ఐపీఎల్ ఫైనల్‌కు వర్షం దెబ్బ

- భారీ వర్షానికి పూర్తిగా తడిసిన పిచ్

సెమీఫైనల్స్ పోటీల్లో విజేతగా బజరంగి జట్టు - పిచ్ తోడవడంతో మ్యాచ్ లకు ఒక్క రోజు విరామం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గత 25 రోజులుగా నిర్వహించే వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ (చంద్రగిరి ఐపీఎల్) కు వర్షం దెబ్బ తగిలింది.నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఇప్పటికే ఐదు మండలాలు ఫైనల్స్ కు చేరుకోగా మంగళవారం తిరుపతి రూరల్ మండలంకు జరిగిన సెమీఫైనల్స్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది.

విజేతగా మంగళం బజరంగి జట్టు... తిరుపతి రూరల్ మండలం స్థాయి సెమీఫైనల్స్ పోటీల్లో మంగళం నుంచి బజరంగి జట్టు, పెరుమాళ్లపల్లికి చెందిన రావణాశుర జట్టుల మధ్య హెూరాహెూరీగా పోరు జరిగింది. ఉత్కంఠ భరితంగా సాగిన సెమీఫైనల్స్ మ్యాచ్ లో బజరంగి జట్టు విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది. ఇప్పటికే ఫైనల్ కు చేరిన అవిలాల జట్టుతో బజరంగి జట్టు ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. పెరుమాళ్లపల్లి, చిగురువాడ జట్లు మూడు, నాలుగు స్థానాల్లో పోటీ పడనున్నారు.భారీ వర్షంతో ఆగిన ఫైనల్స్ చంద్రగిరి ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో ఎర్రావారి పాళెం మండలం ఫైనల్స్ మ్యాచ్ ప్రారంభమైన కొద్ది సేపటికే వర్షం కురవడంతో నాలుగు ఓవర్లకే మ్యాచ్ ఆగిపోయింది. చెరుకు వారి పల్లికి చెందిన బబ్లూ ఎలెవన్స్ జట్టు పి.వడ్డిపల్లి జట్టుల మధ్య జరుగుతున్న ఫైనల్ మ్యాచ్ ప్రారంభంలోనే వర్షం కారణంగా ఆగిపోవడంతో క్రీడాకారులతో పాటు ప్రేక్షకులు నిరాశగా వెనుదిరిగాల్సి వచ్చింది. అలాగే నెరబైలు -1, నెరబైలు 2 జట్లు మధ్య జరిగిన పోటీల్లో నెరబైలు 2 జట్టు మూడవ స్థానంకు, నెరబైలు 1 4వ స్థానంలో నిలిచాయి.మ్యాచ్ లకు ఒక్క రోజు విరామం. తుమ్మలగుంట పరిసరాల్లో భారీగా కురిసిన వర్షం కారణంగా పిచ్ పూర్తిగా తడవడం వల్ల బుధవారం జరగాల్సిన మ్యాచ్ లను నిర్వాహకులు ఒక్క రోజు విరామం ప్రకటించారు. క్రీడామైదానం బురద మయం కావడంతో క్రీడాకారులకు పిచ్ అనుకూలించదు కనుక ఆ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

8న మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు తెలుగుదేశం పార్టీలో చేరడానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 8వ తేదీ గురువారం తన అనుచరులతో కలసి విజయవాడకు వెళ్లి చంద్రబాబునాయుడు సమక్షంలో ఎస్సీవీనాయుడు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఎస్సీవీనాయుడు తెలుగుదేశం పార్టీలో చేరుతుండటంతో వచ్చే సాధారణ ఎన్నికల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో టీడీపీ విజయఢంకా మోగిస్తుందని ఆ పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి

కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావును ఆదర్శంగా తీసుకోవాలి

సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : సీపీఐ జయంతిని గూడూరు సిపిఐ సీనియర్ నాయకులు చంద్రా నాగేశ్వరరావును ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరు సీపీఐ కార్యాలయంలో కామ్రేడ్ చంద్రా నాగేశ్వరరావు 106వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 ఏళ్లపాటు కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి సీపీఐ బలోపేతానికి, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. నిరాడంబరత, చిన్న కార్యకర్తనైనా ఆప్యాయంగా పలుకరించే నైజం ఆయన సొంతమన్నారు. గూడూరులో చంద్రా రాజేశ్వరరావు జయంతి వేడుకలను నిర్వహించడం ఆయనను తలచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం చంద్రా రాజేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏఐటియూసి నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - గూడూరు : ఈ నెల 11వ తేదీన తిరుపతిలో నిర్వహించనున్న మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరు ఏరియా ఆసుపత్రి వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లు మారినప్పుడల్లా ఉద్యోగ భద్రత లేకుండా పోతుందన్నారు. జీతాలు సక్రమంగా ప్రతి నెల 5వ తేదీ లోపు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 549 జీఓను అమలుపరిచి పిఎఫ్, ఈఎస్ఐలను మినహాయించి 13, 800 రూపాయలను ఇస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు కావడం లేదన్నారు. కార్మికులపై కాంట్రాక్టర్ల వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అందరిని ఆప్కాస్ లో చేర్చాలన్నారు. ఈనెల 11వ తేదీన తిరుపతిలో జరిగే మహాసభలలో జిల్లాలో ఉన్న అన్ని హాస్పిటల్ లో పనిచేసే కాంట్రాక్ట్ వర్కర్స్ అందరూ పాల్గొంటారని వారి సమస్యలపై చర్చించి రానున్న కాలంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ చేపట్టాల్సిన పోరాటాలకు ఈ మహాసభ రూపకల్పన చేస్తుందన్నారు. అలాగే నూతన కమిటీని ఎన్నుకుంటామన్నారు. ఈ మహాసభలో పెద్ద ఎత్తున మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, ఏఐటీయూసీ నాయకులు చంద్రయ్య నాయకులు పురుషోత్తం, సునీల్, మురళి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

లింగేశ్వర్‌నగర్‌లో.. సీఎంఆర్ ఉచిత టైలరింగ్ శిక్షణ

మహిళల ఆర్థిక ఎదుగుదలకు దోహదం

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం లింగేశ్వర నగర్ పంచా యతీలో ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచనల మేరకు మహర్షి అభ్యుదయ సేవా సంస్థ (మాస్) నిర్వహణలో మహిళలకు మూ డు నెలల పాటు టైలరింగ్ లో ఉచితంగా శిక్షణ అందించనున్నారు.మోహిత్ రెడ్డి టైలరింగ్ చేస్తూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలో వెనుకబడిన కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే దిశగా సంకల్పించినట్లు తెలిపారు.మహిళల్లో నైపు ణ్యాన్ని పెంపొందించడంతో పాటు స్వయం ఉపాధికి ఉపయుక్తమైన టైలరింగ్ శిక్షణను సద్విని యోగం చేసుకోవాలని కోరారు .చంద్రగిరి వ్యాప్తంగా పంచాయతీలలో మహిళల కోసం ఈ కార్యక్ర మాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు.అనంతరం మహిళలతో ముచ్చటించిన మోహిత్ రెడ్డి ఆర్థిక భరోసా కలిగించే మరెన్నో కార్యక్రమాలు అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు.వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, లింగేశ్వర నగర్ పంచాయతీ సర్పంచ్ కోటీశ్వరరావు,అవిలాల సర్పంచ్ వెంకట రమణ మాట్లాడారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు.ఆయన సేవలను కొనియాడారు.ఈ ఉచిత టైలరింగ్ కార్యక్రమంలో 100 మంది మహిళలు మూడు నెలల పాటు శిక్షణ పొందనున్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కే. జ్ఞాన శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.